


బాలల
చంద్రప్రభ
మాసపత్రిక
జనవరి 2017
రూ. 20/-
శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్‌గారి
అద్భుత సీరియల్ స్వర్ణసింహాసనం



# రాజీవ్ మొలతాడు

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు, సికింద్రాబాద్**

శ్రవణాపురం జమిందారు చాలా తెలివైన వాడు. తన పుట్టిన రోజునాడు రకరకాల పోటీలు పెట్టి తెలివితో, సమయస్ఫూర్తితో గెలిచిన వాళ్ళకు మంచిమంచి బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తుండేవాడు.

ఒకసారి అలాగే కొంతమంది ముందు కొన్ని వెండి కడ్డీలు పెట్టి, అభ్యర్థులను పరిశీలించి వాళ్ళ దగ్గర ఏమీ లేవని నిర్ధారించుకుని "ఈ వెండి కడ్డీలను ఎవరైతే తాడుతో కాని, దారంతో కానీ కట్టుకుని తీసుకెళ్ళగలరో వాళ్ల సొంతమవుతాయి'' అని ప్రకటించాడు.

అందరూ ఏం చేయాలా? అని ఆలోచించారు. ఎక్కడా తాడుగాని, దారంగాని వాళ్ళకు కనిపించలేదు. కాని ఎదురుగా తళతళలాడే వెండి కడ్డీలను చూస్తే వదిలిపెట్టేందుకు మనస్కరించక

ఆలోచించసాగారు. కాని వాళ్ళకు ఏ ఉపాయం తట్టలేదు.

"అయితే మీలో వెండి కడ్డీలను సొంతం చేసుకునే అదృష్టవంతుడే లేడా?" అన్నాడు జమీందారు.

"ఉన్నాను" అన్నాడు రాజీవ్.

అందరూ అతడివంక చేశారు.

అతడు ముందుకు వచ్చాడు. జమీందారు అతడి వంక చూసి 'నీ దగ్గర తాడు, దారం లేవు, నువ్వెలా వీటిని కట్టుకెళతావు?' అని అడిగాడు.

అందరూ వెటకారంగా చూశారు అతడివంక.

అప్పుడతడు మెల్లగా తన మొలతాడు తీసి దాన్ని తెంపి దాంతో వెండి కడ్డీలను కట్టి తీసుకుపోవడానికి భుజంమీద పెట్టుకున్నాడు.

జమీందారు అతడి తెలివి తేటలకు క్షణకాలం ఆశ్చర్యపోయి, అభినందించాడు. అక్కడున్న జనమంతా చప్పట్లు మోగించి తమ హర్షం ప్రకటించారు.

# దీవెన

పాపా బాబూ
త్వరగా కదలండీ
పలకా బలపం
తీసుకురండీ
తెలుగునుజి
చక్కగా పలకండీ
అక్షరాలను
ఓపికగా నేర్వండీ
పదాలనుజి
ముద్దుగా పేర్చండీ
తెలుగు దివ్వెలు
వెలిగించండీ
తెలుగు వెలుగులూ
పంచండీ
కవితా మాలలు
అల్లండీ
తెలుగు తల్లి
మెడలో వేయండీ
ఆమె చల్లని
దీవెన పొందండి

- గంజాం భ్రమరాంబ,
తిరుపతి